

ఆర్‌టిసి ఉద్యోగులకు 'ఒపిఎస్' అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆర్‌టిసి ఉద్యోగులందరికీ ఓ.పి.ఎస్. అమలు చేయాలని, జి.పి.ఎస్ పై ప్రభుత్వ విధి విధానాలు వచ్చేవరకు సిపిఎస్, ఈపీఎస్ 95 ఆప్షన్ అడిగే విధానాన్ని ఆపాలంటూ ఎస్‌డబ్ల్యూఎఫ్, ఏఐఆర్‌టిడబ్లూఎఫ్ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. బుధవారం నగరంలోని ఆర్‌టిసి డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎఐ ఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రా యిల్ చేస్తున్న దాడులను తక్షణమే నిలిపి వేయాలన్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా. సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి ఎ కష్ణయ్య, ప్రచార కార్యదర్శి టి. దశరథ, నెల్లూరు 1 డిపో నాయకులు వెంకటేశ్వర్లు, జయ రామయ్య, నెల్లూరు 2.డిపో కార్యదర్శి. కె.చంద్రయ్య ,1, 2 డిపో కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి కార్మికులు

భారీ వర్షాలు.. రైతుల్లో ఆనందం..!

-నెల్లూరు నగరంలో పొంగిన కాలువలు

-నారుమళ్లకు కష్టాలు తప్పినట్లేనా

వర్షాల కోసం ఎదురుచూస్తున్న జిల్లా ప్రజలు, రైతులు ఆనందంలో ఉన్నారు. రుతుపవనాల కోసం రైతులు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు. సోమశిల,కండలేరు ప్రాజెక్టుల్లో క నీన నీటి నిల్వలు లేకపోవడంతో నారుమళ్లకు నీరు ఎలా చేయాలనే విషయంపై ఆందోళన చెందుతున్నారు. ఈనెల 14న జరిగిన ఐఎబి తీర్మానం ప్రకారం 20 నుంచి పెన్నా డెల్టాకు నీరు విడుదల చేస్తున్నారు. నారుమళ్లకు నీరు ఇవ్వాలంటూ డెల్టా, నాన్‌డెల్టా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బుధవారం నుంచి కురుస్తోన్న వర్షాలకు ఊపిరి పీల్చుకుంటున్నారు. నారుమళ్లకు సరిపడి భూగర్భ జలాలు పెరిగే అవకాశాలున్నాయి.

నెల్లూరులో నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా రైతాంగానికి వర్షం కాస్త ఊరట కలిగిస్తోంది. ప్రతేడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వర్షాలు, వరదలొస్తాయి. ఇదే సమయంలో జిల్లా ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలకు సోమశిల, కండలేరు ప్రాజెక్టులో నీరు చేరుతాయి. ఈ ఏడాది నవంబర్ ముగుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు పడడం లేదు. ఈనెలలో జరిగిన ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశంలో సాగునీటి విషయంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమశిలలో 29 టిఎంసిలు, కండలేరులో 11 టిఎంసిలు మాత్రమే నీటి నిల్వలున్నాయి. ఎంఎల్‌ఎలు, రైతు సంఘాల నేతల ఆందోళన నేపథ్యంలో ఈనెల 20 నుంచి 2.20 లక్షల ఎకరాలకు ఈ రబీలో సాగునీరు విడుదల చేస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రకటించారు. సోమశిలలో ఉన్న నీటిని కేవలం పెన్నా డెల్టాకు మాత్రమే విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కనీసం డెల్టాలో నారుమళ్లకు నీరు విడుదల చేయాలని రైతులు ఆందోళన నిర్వహిస్తున్నారు. వర్షాలు రాకపోతే రైతులకు కనీసం నారుమళ్లకు నీరు ఇవ్వలేమని భావించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి.

భారీ వర్షం..!

జిల్లా వ్యాపితంగా బుధవారం ఉదయం నుంచి ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంటన్నరపాటు ఎడతెరపలేకుండా వర్షం కురిసింది. గాంధీబొమ్మ, ట్రంకురోడ్డు, ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం తదితర ప్రాంతాల్లో డ్రెయినేజీ పొంగిపొర్లు తుంది. కోవూరు., కొడవలూరు, ఆత్మకూరుతోపాటు అనేక మండల కేంద్రాల్లోనూ బుధవారం ఓ మోస్తరు వర్షం పడింది.కొంత వర్షం కురిస్తే రైతులకు సాగునీటి ఇబ్బందులు తీరుతాయని రైతులు అంటున్నారు. ప్రస్తుత వర్షాలకు నారుమళ్లకు నీటి ఇబ్బందులు తీరుతాయని చెబుతున్నారు. డిసెంబర్‌లోనైనా ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తే ఈ ఏడాది జిల్లాలో సాగు, తాగునీటి ఇబ్బందులు ఉండవని రైతులు ఆశాభావం వ్యక్తం

నెల్లూరులోని సండే మార్కెట్‌లో నిలిచిన వర్షపునీరు

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

అర్జీలకు సత్వర పరిష్కారం :జెసి

ప్రజాశక్తి-ఉలవపాడు

అర్జీదారులు సంతప్తి చెందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ కుర్మానాద్ తెలిపారు. ఉలవపాడులో మండల స్థాయి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమ బుధవారం స్థానిక ఎన్‌జిఇ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, జెడ్‌పి సిఇఒ చిరంజీవి పాల్గొని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందిన అర్జీలను పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విపి బాపిరెడ్డి, సిపిఒ సాలెం రాజు, హౌసింగ్ పీడీ నాగరాజు ,డ్రామా పిడి వెంకట్రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నిర్మలాదేవి, సమగ్ర శిశు ఏపీ సి ఉషారాణి, జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎల్ చంచమ్మ, తాసిల్దార్ బ్రహ్మయ్య, సిడిపిఒ విజయమ్మ ,పశుసంవర్ధక శాఖ ఏడి సురేష్ నాయుడు, ఉద్యానవన శాఖ జ్యోతి వ్యవసాయ శాఖ తిరుమల జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ రసూల్ బాషా, ఎంఈఓ ప్రసాద్ రావు, ఎఇ శ్రీనివాసు రావు, హౌసింగ్ ఏఈ గౌస్ బాషా ఉన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్, అధికారులు

పారిశ్రామిక వేత్తలకు సంపూర్ణ సహకారం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్న పారిశ్రా మిక కవేత్తలకు ప్రభుత్వం తరపున సహా, సహకారాలు అందిస్తున్నట్లు కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాల యం నుంచి సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి పలు జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. కార్యక్రమానికి నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎస్‌ఆర్ శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఎం .హరి నారాయణన్, ఎపిఎంఐపి పిడి శ్రీవాసులు, ఇండస్ట్రీస్ జిఎం సుధాకర్, ఏపిఐఐసి జెడ్‌ఎం విజయరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ముత్తుకూరు మండలం వేస్ట్ నాగులదొరువు గ్రామంలో రూ. 250 కోట్లతో నిర్మించిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ లిమిటెడ్ (వంట నూనెల కంపెనీ) ప్రారంభోత్సవం, ఆత్మకూరు మండలం నారంపేట గ్రామంలో రూ. 23.43 కోట్లతో ఎంఎస్ఎంఈ–సిడిపి ఇండస్ట్రియల్ పార్క్ రెండో దశ మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేశారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధి కారులతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తూ వివిధ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ రామాంజనేయులు, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఇండస్ట్రీస్ జిఎం సుధాకర్, ఏపీఐఐసీ జడ్‌ఎం విజయరత్నం, సురేష్, శేఖర్ రెడ్డి ఉన్నారు.

పటిష్ట ఓటరు జాబితాకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : ఓటరు జాబితాలో నూరు శాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే లక్ష్యంతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కషిచేస్తున్నట్లు కలెక్టర్ ఎం హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా పునశ్చరణ, ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ హరినారాయణన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే లక్ష్యంతో ఇసి ఆదేశాల పాటిస్తూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కషి చేస్తున్నట్లు తెలిపారు. గత నెల అక్టోబర్, 27న సమీకత ముసాయిదా ఓటర్ల జాబితా వెల్లడించినట్లు తెలిపారు. అక్టోబరు 27 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు స్వీకరించిన అభ్యం తరాలను డిసెంబర్ 26వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్క రిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో డిసెంబర్, 2, 3 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. కొన్ని రాజకీయ పార్టీల వారు మాత్రమే బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకున్నారని, మిగిలిన రాజకీయ పార్టీల వారు కూడా జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని కోరారు. కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, వైసిపి ప్రతినిధులు సురేంద్ర బాబు, టిడిపి ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, బిజెపి ప్రతినిధులు రాజేష్, బిఎస్‌పి ప్రతినిధులు శ్రీరాం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాలసుధాకర్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

'మా నమ్మకం నువ్వే జగన్'..

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని మోపాడు గ్రామ సచివాలయం పరిధిలో 'మా నమ్మకం నువ్వే జగన్' ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ వల్ల నేరుగా ప్రజలకు లబ్ధి చేకూరిం దన్నారు. పేదల పక్షాన నిలబడిన ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వాన్ని చెప్పు కోవచ్చున్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ఆంధ్ర రాష్ట్రానికి అవసరమని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. కందుకూరు మండల వైసిపి అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు, మండల జెసియస్ కో ఆర్డినేటర్ చీమల వెంకట రాజా, ఎయంసి మాజీ చైర్మన్ తోకల కొండయ్య, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, జెట్‌పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసరావు , ఎంపిపి ప్రతినిధి ఇంటూరి మాధవ రావు, సచివాలయం కన్వీనర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి

గుడ్లూరులో భారీ వర్షం

ప్రజాశక్తి-గుడ్లూరు :బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా గుడ్లూరులో బుధవారం భారీ వర్షం పడింది. దీంతో కందుకూరు– గుడ్లూరు రహదారిలో స్థానిక ఎంఇఒ కార్యాలయం దగ్గర ఆర్‌అండ్‌బి రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు అవస్థలు పడ్డారు. సైడు కాలువలు మూసుకు పోవడంతో వర్షపు నీరు పోయే మార్గం లేక నీరు నిలిచిపోయింది. స్థానిక పంచాయతీ కార్యాలయంలో వర్షపునీరు నిలిచిపోవడంతో అధికారులు ఇబ్బందులు పడ్డారు.

రహదారి ఆక్రమణ

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని కొత్తపేట గ్రామంలో స్థానిక పాఠశాలకి వెళ్లే రహదారిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి ముళ్ళ కంచవేశాడు. దీంతో గ్రామస్తులు అవ స్థలు పడ్డారు. దీనిపై స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టిం చుకోకపోవడంతో సచివాలయ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. కొత్తపేట గ్రామ ంలో ఇరువర్గాల మధ్య స్థల వివాదం ఉండడంతో రహదారిన ఆక్రమించినట్లు చెబుతున్నారు.

వేతనాల పెంపుపై హర్షం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: రూ. 12. 000 నుంచి ఒకేసారి ఏకంగా రూ. 26, 759 పెంచుతూ జిఒ విడుదల విడుదల చేయడంపై ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కెజిబివి విద్యాల యాల్లో పనిచేస్తున్న పీజీటీలకు జీతాలు పెంపు విషయాన్ని ఇప్పటికే ఎంఎల్‌సిలు ప్రభుత్వ పెద్దల దష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ప్రభుత్వం కేజీబీవీ విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం పీజీటీల జీతాలను రూ. 12 వేల నుంచి 26,759 వేలకు పెంచుతూ ప్రభుత్వం జిఒ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోపాటు విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



'ఆడుదాం ఆంధ్ర' క్రీడలకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి -పొదలకూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పొదల కూరు ఎంపిడిఒ నగేష్ కుమారి బుధవారం పేర్కొన్నారు. 15 ఏళ్ల దాటిన స్త్రీ, పురుషులు తమకు ప్రావీణ్యం ఉన్న సంబంధిత క్రీడలకు సంబంధించి గ్రామ వార్డు సచివాలయాల్లో లేదా 1902 టోల్ ఫ్రీ నంబర్ ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, మొబైల్ నంబర్ తో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రభుత్వం బహు మతులు అందజేస్తుందన్నారు.

హమ్మయ్యా..!

- స్వాములు సురక్షితం

-అడవిలో దారితప్పిన 11 మంది

-పెంచలకోనలో సంఘటన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అయ్యప్ప స్వామి భక్తులు పెంచల కోన దేవాలయం దర్శనానికి వెళ్లి దగ్గర ఉన్న జలపాతం చూడానికి వెళ్లి అడవిలో దారితప్పారు. ఈ సంఘటన నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలం, పెంచలకోనలో బుధవారం జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అయ్యప్పస్వామి భక్తులు స్వామి మాలధారణ చేశారు. దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకోవడం, అక్కడ స్నానాలు చేయడం పరిపాటి. జిల్లాలోని బుచ్చిరెడ్డి పాళెం, గొలగమూడి, గూడూరు, నెల్లూరు ప్రాంతానికి చెందిన కొందరు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పెంచల కోన వెళ్లారు. దేవాయలం వెనుక భాగాన మూడు కిలో మీటర్ల దూరంలో జలపాతం ఉంది. అక్కడ స్నానాలు చేసుకోడానికి వెళ్లారు. ఉదయం నుంచి ఆప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అడవి మార్గంలో అక్కడకు చేరుకున్నారు. జలపాతం చూసిన తరువాత వర్షపు నీరు ఎక్కువ కావడంతో అక్కడే ఉండిపోయారు. మరో వైపు వర్షం కురుస్తుండడంతో తలోదారిలోకి చేరారు. అడవిలో దారి తెలియకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. చీకటిపడడంతో అందులోని నలుగురు వ్యక్తులు సెల్‌ఫోన్ బ్యాటరీ సాయంతో పెంచలకోన చేరుకున్నారు. 11 మంది అడవిలోనే ఉండి పోయారు. ఎటు వెళ్లాలో తెలియక బంధువులకు సమాచారం ఇచ్చారు. మీడియాలోనూ 11 మంది గల్లంతు అని ప్రచారం జరగడంతో పెంచలకోన అవుట్ పోస్టు సిబ్బంది, స్థానికులు అడవిలోకి వెళ్లి అక్కడ చిక్కుకున్న స్వాములను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అందరి వివరాలు తీసుకొని పోలీసులు స్వాములను ఇంటికి పంపారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

స్వాములను సురక్షితంగా తీసుకొచ్చిన పోలీసులు

మాట్లాడుతున్న రావుల వెంకయ్య

విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి : ఎఐఎస్‌ఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) కందుకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక కోటారెడ్డి భవన్‌లో కందుకూరు నియోజకవర్గ మహాసభ బుధవారం జరిగింది. షేక్ మస్తాన్ షరీఫ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎఐఎస్‌ఎఫ్ నాయకులు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పాల్గొన్నారు. వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషా యకరణకు తెర లేపుతున్నారని విమర్శించారు. కందుకూరు నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సురేష్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్ కిషోర్, మస్తాన్ షరీఫ్ ,జిల్లా నాయకులు శివం వర్మ, డేగ దినేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లిముల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు :నెల్లూరులో టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జరిగిన ముస్లిం మైనార్టీల వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఎ షరీఫ్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాప్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరుకి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ పాల్గని మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిములకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు.

మాట్లాడుతున్న షేక్ రఫీ

మైనార్టీల అభివృద్ధికి కృషి : ఆవాజ్

ప్రజాశక్తి -నెల్లూరు : సమాజంలో మైనారిటీలు ఎదుర్కొం టున్న సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పేర్కొన్నారు. బుధవారం ఆవాజ్ (మైనారిటీ డెవలప్మెంట్ ఫోరమ్) ఆవిర్భవించి 21 ఏళ్ళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రసూతి, చిన్న పిల్లల ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీ సంక్షేమ పథకాలు దూరం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ లోన్ లు తీసివేయగా కేంద్రం స్కాలర్షిప్ ను తీసివేసి మైనారిటీలను మరింత వెనుకబాటుకు గురిచేస్తుం దన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌సి వంటి పోరాటాలు జరిగి నప్పుడు ఆవాజ్ లౌకికత్వం తో కుల, మతాలకు అతీతంగా అందరితో కలిసి పోరాడిందని ఆవాజ్ చేసే పోరాటాలలో మైనారిటీలు భాగస్వామ్యం కావాలన్నారు. జిజిహెచ్ ఫ్రొఫెసర్ డాక్టర్ కాలేషా బాషా మాట్లాడుతూ ఆవాజ్ హక్కుల కోసం పోరాటమే కాకుండా సామాజిక సేవ చేయడం కూడా చాలా మంచి పరిణామం అని రాబోయే రోజుల్లో ఆవాజ్ మరింత ఎదగాలని ఆకాంక్షిం చారు. యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సంధాని, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్ , మహమ్మద్ సర్దార్, సయ్యద్ అన్సర్, షేక్ మీరా, సయ్యద్ రవూఫ్, షేక్ ఫయాజ్, షేక్ నజీర్, రూరల్ ,నగర కమిటీల సభ్యులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

మాట్లాడుతున్న పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కందుకూరు

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి కొనసాగిస్తుందని జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పేర్కొన్నారు. పట్టణంలోని నల్లమల్లివారి తోట సచివాలయం వద్ద బుధవారం జరిగిన ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని ప్రసం గించారు. ఈకార్యక్రమానికి మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, స్థానిక సచివాలయం కన్వీనర్లు చనమాల కోటేశ్వరరావు, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, చీమకుర్తి నాగమణి కష్ణారెడ్డి మాట్లాడారు. సచివాలయం పరిధిలో సంక్షేమ అభివద్ధి కోసం జగనన్న ప్రభుత్వం కేటాయించి అమలు చేసిన వివరాలు తెలిపే డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. బందావనం కూడలిలో జెండా ఆవిష్కరణ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ చేశారు క్లస్టర్ 7 లో డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు సేకరించారు. వైసిపి నేతలు గణేషం గంగిరెడ్డి గేరామనోహర్, జాజుల కోటేశ్వరరావు, ,యడ్ల నరసింహ రెడ్డి, జమ్మల మడుగు మురళీ,మద్దాళీ జగదీష్,పంది నరసింహ, రేణమాల అయ్యన్న ,షేక్ రహీం, ద్రోణాదుల చైతన్య , తలపనేని గోపి,పంది కోటేశ్వరరావు, కట్టా శరత్ ,ఎలితోటి చెన్నయ్య,మునగాల కష్ణారెడ్డి,నగళ్ళ నారయ్య, జమ్మలమడుగు వెంకటేశ్వర్లు ఉన్నారు.

పొగాకు రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ , రీజినల్ మేనేజర్ దామోదర్‌తో కలిసి కందుకూరులోని పామూరు రోడ్డులో ఉన్న పొగాకు బోర్డు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ 2వ వేల కేంద్రాల సిబ్బందినుద్దేశించి మాట్లాడారు. బోర్డు సిబ్బంది నిబద్ధత, నిజాయితీ తో పని చేసి రైతుల మన్ననలు పొందాలని తెలిపారు. రైతులు బావుంటే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. సిబ్బంది ఎప్పటి కప్పుడు సమాచారాన్ని , నూతన టెక్నాలజీ నీ రైతు లకు చేరవేయాలని సూచించారు. అనంతరం రెండు వేలం కేంద్రాల రైతులు, రైతు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో సంభాషించారు. ఇందులో వారు రైతు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రెండు వేలం కేంద్రాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు గ్రామ దేవత అదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునఃనిర్మాణానికి ఎంపిపి మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సుమారు రూ.5కోట్లతో అమ్మవారి ఆలయం జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి ఆలయం ముందు సుమారు నాలుగు కోట్లతో నిర్మించే అవిటీ మండప నిర్మాణానికి దాతలు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. బుధవారం పొన్నలూరు గ్రామానికి చెందిన పల్లపోతు మాల్యాద్రి దంపతులు నరసింహా జ్ఞానిషాపు భార్య వెంకటసుబ్బమ్మ పేరుపై పల్లపోతు మాల్యాద్రి, భార్య ప్రశాంతి వారి కుమారులు కార్తీక్ చౌదరి, ప్రదీప్ విరాళాన్ని అందజేశారు. ముదిరాజు చెందిన సోమపల్లి కోటేశ్వరరావు భార్య శైలజ రూ.6500 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆవుల మాధవరావు, చక్కా వెంకట కేశవరావు, గెట్టిబోయిన మల్లికార్జున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్‌బికె భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - కావలి రూరల్ : మండల పరిధిలోని చెంచుగానిపాలెం పంచాయతీలో బుధవారం సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, జెడ్‌పిటిసి జంపని రాఘవులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చెంచుగానిపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ప్రతీ గ్రామంలో అందరికీ అన్ని సేవలు గ్రామంలోనే అందుబాటులో ఉండేలాగా, అదేవిధంగా రైతు సోదరులకు అన్ని రకాలైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతీ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. జెడ్‌పిటిసి జంపని రాఘవులు సొంతూరు చెంచుగానిపాలెంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. జెడ్‌పిటిసి జంపని రాఘవులు మాట్లాడుతూ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల చెంచుగానిపాలెంలో అర్హత లేకున్నా ఎంఎల్ఎ పట్టుబట్టి సాధించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉండాలన్నారు. ఎంపిడిఓ ఎవి కృష్ణ మోహన్, ఇఒఆర్‌డి మహేశ్వర, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, సచివాలయాల మండల కన్వీనర్ శ్రీనివాసులు, నాయుడు రామప్రసాద్, ఎంపిపి ఆబూరి కొండమ్మ, నాయకులు జనిగర్ల మహేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ నగర్ల శ్రీనివాస్ కిరణ్, రూరల్ సిఐ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎయిడ్స్ నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాజెక్ట్ హెచ్‌ఐవి జె వినోమి అన్నారు. బుధవారం ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా సార్డ్స్ సంస్థ కావలి వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సార్డ్స్ సిబ్బంది ఎం.పద్మజ, బి.మాలిని, షేక్ జమీల, బి.సునీత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి శ్రీ సాయి విద్యానంద్రం క్యాంపస్‌లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో కావలి నుండి మూడు మున్సిపల్ స్కూల్ నుండి, గీతాంజలి, ఐఎసి స్కూల్ విద్యార్థులు, జెడిపి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు 'ఎయిడ్స్ నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై వ్యాసరచన పోటీలు శ్రీ సాయి కళాశాల యాజమాన్యం అయ్యల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారికి మొదటి బహుమతిగా రూ.3,116, రెండవ రూ.2,116, మూడవ రూ.1,116, రెండు కన్సోలేషన్ ప్రైజ్ రూ.516 ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమణ, ఎంఇఒ శ్రీధర్, నాగేశ్వర రావు, కె.కొండారెడ్డి, ఆకాంక్షి ఇన్‌ఛార్జి మిస్ జెనీవా, ప్రేమ్ ప్రిన్సిపల్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి అన్నారు. కోవూరులోని ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం కోవూరు, పడుగుపాడు సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే నష్టాలను వారికి అర్థమయ్యేటట్లుగా వివరించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్నలక్ష్మి, తదితరులున్నారు.

సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ఖసేంద్రియ పద్ధతిలో వ్యవసాయ పంటలను పండించాలని డికెడిఎ వెలుగు ఎపిఎం బిదబ్బాల సుధాకర్‌రావు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని బాలాయపల్లి, రంగనాయుడుపల్లిలోని పలు పంటలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి పేద రైతులకు రసాయనిక ఎరువులతో సంబంధం లేకుండా వ్యవసాయానికి సంబంధించి ఘనజీవామృతం అదేవిధంగా తయారీ గురించి ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ద్వారా వివరించామన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా పేద రైతులకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కోసం కూరగాయల పెంపకానికి, వరికి సంబంధించిన రసాయన ఎరువులతో సంబంధం లేకుండా సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని వివరించామన్నారు. కార్యక్రమంలో సిసిలు, విఒఎలు, ఒపి పాల్గొన్నారు.

పీఓటీ యాక్ట్ అమలు చేయాలి

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో నార్త్ ఆమలూరు 363 సర్వే నెంబరులో మిగులు భూమి పంపిణీ చేయాలని, పండల ఎకరాలలో గ్రావెల్ తవ్వే వారిపై చర్యలు తీసుకొని పిఓటీ యాక్ట్ అమలు చేయాలని బుధవారం దళిత సంఘర్షణ సమితి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ అల్లూరు మండలంలో ఆమలూరు ప్రాంతంలో విస్తారంగా ఉన్న భూముల నిరుపేదలైన దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని తెలిపారు. 363 సర్వే నెంబరులో దాదాపు 50ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఆ భూముల్లో గ్రావెల్ తవ్వుతూ భూములను నాశనం చేస్తున్నారని తెలిపారు. ఆ భూములు నాశనం చేసి కోట్ల రూపాయలు గడిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. సింగపేట ప్రాంతంలో ఖాళీగా ఉన్న 70ఎకరాల భూమిలో స్థానిక ధనవంతులు దళితవాడ కాపురస్తులకు ఇవ్వాలని ఎన్నిసార్లు కలెక్టర్ ద్వారా అర్జీలు ఇచ్చామని, కానీ పంపిణీ చేయకపోగా ఐదా వారు 20 ఎకరాల వరకు ఆక్రమించుకుని సాగుచేసి దోచుకుంటున్నారని తెలిపారు. విస్తారంగా ఉన్న ప్రభుత్వ భూములను పంపిణీ చేయకుండా గ్రావెల్ తవ్వుకుంటున్నారని తెలిపారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూములపై దృష్టిపెట్టి భావపవిణి చేపట్టాలన్నారు. గతంలో భూములు ఇస్తామని ఇచ్చిన వారికి డీఫారం పట్టాలు ఇచ్చామని చెప్పి పాసు పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల కౌలుదారులు వారికి పాస్ బుక్కులు ఇవ్వకుండా చెప్పడంతో తెలిపారు. అలా కాకుండా లబ్ధిదారులకు అందరికీ ఇవ్వాలని కోరారు. ఇప్పటికే, జువ్వారు, ఆమలూరు, సింగపేట ప్రాంతాల్లో ఉన్న భూమి పంపిణీ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు సాల్మన్‌రాజు, కాకి వెంకయ్య, గడ్డం ప్రసన్నమ్మ, జెడ్డా వాసు, మాల్యాద్రి, దోసనపల్లి, నరసమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వింజమూరు : వివాహ వేడుకలకు హాజరు అవ్వాలని వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. వివిధవరం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఈదూరు రమయ్య (55) తన సమీపంలో కలిసి ద్విచక్ర వాహనంపై బుచ్చిరెడ్డిపాలెం వైపు వివాహానికి వెళుతుండగా కొడవలూరు, బుచ్చి మార్గం మధ్యలో టిప్పర్ వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఒక కూతురు కుమారుడు, ఉన్నారు. దాంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

రైతును ఢీకొన్న వ్యాను

- రెండు కాళ్లు కోల్పోయిన వైనం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం గ్రామంలో బుధవారం మళ్లీ అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో మోటార్ వేసుకొని పక్కనే ఉన్న తుమ్మపై కూర్చొని ఉండగా అతివేగంతో మినరల్ వాటర్ సప్లయి చేసే వ్యాన్ తుమ్మపై సహా ఆ రైతును ఢీకొట్టిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆ రైతుకు తీవ్ర గాయాలు కాగా, రైతు రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిని తుమ్మ మొత్తం నేలమట్టం అయింది. వివరాల మేరకు.. గంగపట్నం హరిజనవాడకు చెందిన మళ్లీ అనే రైతుకి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే క్షతగాత్రుడిని నెల్లూరులోని ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రబాబు జరిగిన ఘటనను విచారిస్తున్నారు. హాస్పిటల్ సంబంధిత పోలీసులు ఎంఎల్‌సి కింద ఫిర్యాదు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు.

'ఆవాజ్' 22వ ఆవిర్భావ వేడుకలు

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆవాజ్ 21 ఏళ్ల ప్రస్థానంలో కుల,మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా సాంఘిక దురాచారాలు, దోపిడీపై రాజీలేని పోరు చేస్తూ 22వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని ఆవాజ్ మండల కార్యదర్శి పి.ఎస్థాని అన్నారు. బుధవారం ఆవాజ్ కమిటీ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ప్రభుత్వ 100 పడకల ఆస్పత్రిలో కాన్పుల విభాగం, జనరల్ విభాగంలో, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆస్పత్రి (ఆర్ఎంఒ) డాక్టర్ ఉషాసుందరి, మండల కార్యదర్శి పి.యస్దాని బాషా, అధ్యక్షులు షేక్ అమీర్ భాషా, 18వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు పి.మస్తాన్, ఎస్‌డి అల్తాఫ్, వెంకట్రావుపల్లి కార్యదర్శి షరీఫ్, అల్లా బకాష్, మా బాషా, ఖాజామొద్దీన్, అహ్మద్‌బాషా, ఖలీల్, మస్తాన్ పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక కావలి రోడ్డు సమీపంలోని అనాథ పిల్లల చిల్డ్రన్ హోమ్‌లో ఆవాజ్ మండల కమిటీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయగిరి ఆవాజ్ కమిటీ, సిపిఎం మండల కార్యదర్శి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా సాంఘిక దురాచారాలు, దోపిడీపై రాజీలేని పోరుచేస్తూ నేడు 22వ వార్షికోత్సవం ఈ చిన్నారుల నడుమ జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. పిల్లలకు పండ్లు అందజేశారు. ఇంతవరకు ఆవాజ్ కమిటీ చేపట్టే వివిధ రకాల ఉద్యమాలకు అన్ని విధాల సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు నాయబ్ రసూల్, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా అమీర్ భాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : ఆవాజ్ 22వ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరులోని శాంతినగర్లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధుల సేవా సదన్లో ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ చాన్‌బాషా మాట్లాడుతూ తమ వార్షికోత్సవ వేడుకలను ఈ వృద్ధుల మధ్య నిర్వహించుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాలేషా, సర్దార్ అహ్మద్, ఎస్‌కె షఫీ, జానీ బాయ్, ఎస్‌కె బాబు, రసూల్, చాన్‌బాషా, పాతియా, గౌస్, ఆవాజ్ కమిటీ మండల నాయకులు తదితరులున్నారు.

'చలో కలెక్టరేట్' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని, కాలేజీ, స్కూల్, హాస్టల్, సమస్యలను పరిష్కరించాలని 1న చేపట్టే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక కసాయి వీధిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శి సూర్య అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉన్న విఆర్ డిగ్రీ కళాశాలను వెంటనే ప్రారంభించాలని, ప్రతి నియోజక వర్గానికి ఒక డిగ్రీ కళాశాల, ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి అమ్మఒడి ఇవ్వాలని విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్సరాలు అమలు చేయలేదన్నారు. వసతి దీవెన రూ.20 వేలు ఇస్తామని హామీనిచ్చి రూ.10 వేలు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మాత్రమే ఇస్తున్నారని దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1600 కోట్లు మిగల్చుకుందన్నారు. ఇవన్నీ చూస్తుంటే కొత్తగా పెట్టిన నిబంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని, కాస్మోటిక్ ఛార్జీలను ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ ఛార్జీలను పెంచాలని, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు రావాల్సిన ట్రక్కు పెట్టెలు, బెడ్ షీట్లు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, సూర్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ అక్రమాలపై విచారణ చేపట్టండి : సిఐటియు

ప్రజాశక్తి - కావలి రూరల్

కావలి మున్సిపాలిటీ 4వ డివిజన్ ఇన్‌స్పెక్టర్ మస్టర్లలో అక్రమాలు జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ ఇన్‌స్పెక్టర్ అక్రమాలపై విచారణ జరపాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు సిఐటియు నాయకులు అర్జీని అందజేశారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ నాలుగోవ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కావలికి వచ్చినప్పటి నుండి ఆయనపై పలు ఆరోపణలు ఉన్న అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. మళ్లీ ఇప్పుడు పారిశుధ్య కార్మికులకు వేసే మస్టర్లలో అక్రమాలు జరుగుతున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయని, దానిపై వెంటనే విచారణ జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. 4వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై జరిపే విచారణ ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా జరపాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నామన్నారు. అందుకు స్పందించిన కమిషనర్ తప్పకుండా విచారణ చేస్తానని హామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య, పి.శ్రీనివాసులు, కె.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ మంజూరుపై హర్షం

మాట్లాడుతున్న తాజుద్దీన్

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ మంజూరుపై జిల్లా జెడ్‌పి కోఆప్టెడ్ సభ్యులు షేక్.గాజుల తాజుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రభుత్వం మంజూరు చేయడం ఈ ప్రాంత వాసులకు ఓ వరం లాంటిదన్నారు. ప్రభుత్వానికి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరినారాయణ్, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ మంజూరైందని టెండర్లు పిలిచామని తెలిపారన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉదయగిరి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరినారాయణ్ దృష్టికి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తెచ్చిన సందర్భంగా ప్రభుత్వం మెట్ట ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా నియోజకవర్గ కేంద్రం సామాజిక ఆరోగ్యకేంద్రంలో మంజూరు చేయడంపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు.

చేతికొచ్చిన పంట నీళ్లపాలు

- లబోదిబోమంటున్న రైతులు

దెబ్బతిన్న పంటను చూపుతున్న రైతు

ప్రజాశక్తి-వరికుంటపాడు : గత కొద్దిరోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకి చేతికి వచ్చిన పంట నీళ్లపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వరికుంటపాడు మండలం జి కొండారెడ్డి పల్లిలో ఆకుల పుల్లారెడ్డి, కుమ్మిత రమణారెడ్డి, కుమ్మిత శ్రీను, కోడూరు మహేష్, గంగిరెడ్డి ఈశ్వర్‌రెడ్డిలకు చెందిన పది ఎకరాల్లో వరిపంట వేశారు. మరో మూడు రోజుల్లో పంట కోసేందుకు సిద్ధం గాక కురిసిన వర్షాలకు వరి నేలకొరవడంతో వడ్లు నేలపాలయ్యాయి. సంబంధిత అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పలుచోట్ల 'ఎపికి మళ్లీ జగనే ఎందుకు'

జలదంకిలో...

ప్రజాశక్తి-జలదంకి : గత ప్రభుత్వం హయాంలో పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీల ఆమోదంతో పాటు పెన్షన్‌దారులు ఎవరో ఒకరు చనిపోతే ఆ ఖాళీలోల ఒకరికి పెన్షన్ ఇచ్చేవారని, జగనన్న ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వలంటీర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోనే పెన్షన్లు అందుతున్నాయన్నారు. పార్టీలకు కుల మతాలకతంగా నాయకులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ అందజేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. బుధవారం కమ్మవారిపాలెం సచివాలయ పరిధిలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పంచాయతీకి కూడా కోట్లాది రూపాయల సంక్షేమం అభివృద్ధి జగనన్న పాలనలో జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా జగనన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, కృష్ణా రెడ్డి పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సురేష్ ఉన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మండల గౌరవ అధ్యక్షుడు నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం వావిళ్ల సచివాలయంలో జరిగిన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి సచివాలయంలో సంక్షేమ పథకాల ఫ్లకార్డులను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిఒక్కరూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తుమ్మల.లక్ష్మయ్య, మండల కన్వీనర్ గోవర్ధనరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైసిపి నాయకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : పేద వర్గాలకు సంక్షేమ పథకాలు నేరుగా చేరాలంటే రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలీఅహ్మద్, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, కొండిపోగు దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని పెదిరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, ఎంపిటిసి బొల్ల ఆదిలక్ష్మమ్మ, సర్పంచులు పీర్నంపాటి పెద్ద మౌలాలి, శేషం నాగభూషణం, సుబ్బారెడ్డి, ఎర్రమల ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు బొల్ల మురళి, ముసలయ్య, కాలే రమేష్, మధు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎపికి జగన్ ఎందుకు కార్యక్రమాన్ని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు. క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, యాకసిరి శరత్ చంద్ర, రెహ్మాన్ అధ్యక్షురాలు హరిత రెడ్డి, నీళ్ల పెంచలమ్మ, శశికళ, రిజ్వానా, మంద పెంచలమ్మ, అజీజ్,ప్రసాద్, మంజూర్ శివ, రవీంద్ర రెడ్డి, సుభాని, షమీ, షఫీ, మైకల్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో పారిశ్రామికాభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో పారిశ్రామికాభివృద్ధి దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆశయ సాధనకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి కృషి తోడై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో పాటు పలువురు కేంద్ర మంత్రులకు చేసిన విన్నపాల ఫలితంగా ఆత్మకూరు మండలం నారంపేట సమీపంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కులో అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర నిధులు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ హరి నారాయణ ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల స్థాపనకు అవసరమైన పార్కును అభివృద్ధి చేసేందుకు రూ.24.43 కోట్ల నగదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదు విడుదల చేశారు. నారంపేటలోని ఎంఎస్ఎంఇ పార్కులో అభివృద్ధి పనులను నిర్వహించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. నారంపేటలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల అభవృద్ధి నిధుల రూ.10.50 కోట్లు నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.12.93 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధుల ద్వారా

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎంపిపి కేత

రూ.7.24 కోట్లను అంతర్గత రహదారుల ఏర్పాటుకు రూ.3.57 కోట్లతో డ్రెయిన్ల ఏర్పాటు, కల్వర్టులకు రూ.91.55 లక్షలు, నీటి పారుదల కోసం రూ.6.90 కోట్లు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్ల కోసం రూ.4.50 కోట్లు, మిగిలిన అభివృద్ధి పనుల కోసం రూ.30 లక్షల వంతున నిధులను విడుదల చేయడంతో ఎపిఐఐసి ద్వారా పారిశ్రామికాభివృద్ధి పనులు జరగనున్నాయి. 18 నెలల వ్యవధిలోనే పనులు పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పారిశ్రామికాభివృద్ధి కోసం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు తొలి అడుగు పడడంతో ఇక్కడ శరవేగంగానే పరిశ్రమల ఏర్పాటు కానున్నాయని నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును కలిగుండాలి

ప్రజాశక్తి-సీతారామపురం : 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తహశీల్దార్ ఎన్‌వి కె.సుధాకర్‌బాబు విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక సీతారామ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. తదుపరి బిఎల్ఒలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'జీవన్ ఉత్సవ్'తో నిర్దిష్ట ఆదాయం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎల్ఐసి పాలసీదారులకు ఒక నిర్దిష్ట ఆదాయం చేకూర్చేలా నూతనంగా 'ఎల్ఐసి జీవన్ ఉత్సవ్'ను ప్రారంభిస్తున్నట్లు సీనియర్ డివిజనల్ మేనేజర్ జికెఆర్‌వి రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఈ సందర్భంగా మాట్లాడారు. జీవన్ ఉత్సవ్‌తో పాలసీ గ్యారెంటెడ్‌తోపాటు బీమా రక్షణ, ఎక్కువ రాబడి అందజేస్తోందని తెలిపారు. పాలసీదారులు, ప్రజలందరూ ఈ పాలసీ తీసుకోవడం ద్వారా తమక నిర్దిష్ట ఆదాయం సమకూర్చుకోవచ్చన్నారు. అనంతరం మార్కెటింగ్ మేనేజర్ కృష్ణమూర్తి, సేల్స్ మేనేజర్ జి.ప్రసాద్, ఎన్ బి మేనేజర్ బి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ జీవన్ ఉత్సవ్ పూర్తి ప్రయోజనాల గురించి వివరించారు.

నెల్లూరుకు తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కావలి : జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం జరగనున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుల అవగాహన సదస్సు సమావేశానికి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో బయల్దేరారు. ఈ సందర్భంగా "చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" నినాదాలు చేసుకుంటూ వాహనాల్లో కదిలారు.

'చేజర్ల' ఆధ్వర్యంలో 'గడపగడపకు' ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

అప్ప సముద్రం పంచాయతీ పరిధిలో బుధవారం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ముందుగా మహిళలు మంగళ హారతులతో డీజే బ్యాండ్ బాణా సంచారాలతో పూల స్వాగతం పలికారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక దేవాలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గడప తిరుగుతూ ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులతో పూర్తి వివరాలు సమన్వయకర్త అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తుందని, నేడు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పథకాలు అందని కుటుంబమే లేదన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలు విన్నవించుకోగా వెంటనే స్పందించిన మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి చిన్న సమస్యలకు ప్రభుత్వం వరకు ఎందుకు తానే సమకూరుస్తామని హామీనిచ్చారు. మేకపాటి సోదరుల కలయిక రాష్ట్రంలోని ప్రభంజనం సృష్టించేందుకు ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్త ఎంఎల్ఎగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రికి కానుకగా ఈ నియోజకవర్గం నుండి ఇస్తామన్నారు. ముందుగా చేజర్ల కలయకతో మండల పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మేకపాటి రాజగోపాల్ రెడ్డిని మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డిని గజమాలతో సత్కరించారు. ఆనందం వ్యక్తం చేసి 2024లో వైసిపి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గానుగపెంటపల్లి సిఎం



మేకపాటిని, చేజర్లను ఘనంగా స్వాగతిస్తున్న నాయకులు

ఓబుల్ రెడ్డి, సర్పంచ్ చేజర్ల నాగరత్నమ్మ, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతి, సుభాహాన్, దాసరపల్లి సర్పంచ్ గౌస్ మొహిదీన్, ఉపసర్పంచ్, ముర్తుజా, మండలమాజీ కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరి హరి, మాజీ మండల కన్వీనర్ మూలె సుబ్బారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ, అశోక్, నాయకులు ధర్వేష్, మొహిద్దీన్, బండ గానపల్లి మాజీ సర్పంచ్ అక్కుల రెడ్డి, ఎపిఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నాగేశ్వరరావు

15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా 15వ తేదీనుంచి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం పురపాలక సంఘం పరిధిలో ఉన్న పలు కళాశాలలో సందర్శించి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రోత్సహించి పలు క్రీడా విభాగాల్లో పేర్లు సేకరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ ఖాసీం, మున్సిపల్ సిబ్బంది, కాలేజీయాజమాన్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడం, క్రీడా స్ఫూర్తిని పెపొందించడమే లక్ష్యంగా యువత కోసం ఎపి ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆడుదాం ఆంధ్రా' క్రీడ సంబరం కార్యక్రమాన్ని చేపట్టిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. 15 ఏళ్లు పైబడిన ఎవరైనా ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చని సూచించారు.

ప్రజాశక్తి-కోవూరు : గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం రూపొందించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం వలంటీర్లకు క్రీడా పోటీల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు, డెలీలా, వెంకట రమణయ్య, మధుసూదన్‌రావు, వెంకట సుబ్బమ్మ, వలంటీర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం కావలి జెడ్‌పి మైదానంలో కావలి పురపాలక సంఘానికి సంబంధించిన 28 సచివాలయాల సెక్రటరీలు, వలంటీర్లకు 'ఆడుదాం ఆంధ్రా'లోని నిబంధనలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్, (స్పెషల్ ఆఫీసర్, కావలి పురపాలక సంఘం), మున్సిపల్ కమిషనరు జి.శ్రావణ్ కుమార్, సచివాలయాల పరిధిలో నివశిస్తున్న 15సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఇష్టమైన ఆటల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, కావలి ఎంఇఒ, పిఇటిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఇఒ రహీం అన్నారు. ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణను నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, రాధారాణి, ప్రసాద్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు.

డాక్యుమెంట్ పోయినది

గొట్టిపాటి అశోక్, S/o శ్రీనివాసులు, అను నాకు చెందిన జలదంకి గ్రామ సర్వే నెం.1602, 1603, 1613/1, 1614 లలోని ఎ.7.69సెం. భూమికి సంబంధించిన 1773/1990 నెం.గల ఒరిజినల్. డాక్యుమెంట్ తే.24-11-2023ది. జలదంకిలో జెరాక్స్,షాపుకుపోయివస్తుండగా పోయినది. దొరికినవారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
గొట్టిపాటి అశోక్
సెల్ : 97052 36373.

మహారాజశ్రీ 2 వఅదనపు జిల్లా జడ్జి ఒంగోలు వారి కోర్టులో

IA No :18/2021

ఇన్

OS No :181/2018

దామచర్ల ప్రసాద్ ....పిటిషనర్/వాది

వర్సెస్

రాయవరపు గురవయ్య వురఫ్ ఆర్టిసి గురవయ్య (డైడ్)వగైరాలు ... రెస్పాండెంట్లు /ప్రతివాదులు

నోటీసు

To

R5)రాయవరపు తులసి భర్త రాయవరపు గురవయ్య వురఫ్ ఆర్టీసీ గురవయ్య(డైడ్) డోర్ నెంబర్ 25-13-45, ఎన్. జి.ఓ.కాలనీ ఆంధ్రకేసరి నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పిన్ 524004,

వాది దామచర్ల ప్రసాద్ తనకు రావలసిన బాకీ కై ప్రతివాది రాయవరపు గురవయ్య పై దావా చేయగా దావా నిల్వలో సదరు గురవయ్య మరణించినందున వారి లీగల్ రెప్రెజంటేటివ్స్ (LRs) ల కు నోటీసులు పంపిననూ ముట్టనందున, ఈపత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 07-12-2023న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు, మీరు గాని మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపుకోగలరు. లేని పక్షములో మీ పరోక్షమున విచారణ జరుగును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 29.11.2023

ఇట్లు
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ 9849335376

జీఓను సవరించి..
ఇళ్ల స్థలాలు అందించాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ఇళ్ల స్థలాల జీఓను సవరించి..జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు వర్తింపజేసేలా జీఓను విడుదల చేయాలని ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐ. మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక టౌన్ హాల్ సమావేశ మందిరంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 6 వందల మంది అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు ఉన్నారన్నారు. అక్రిడిటేషన్ లు రానివాళ్ళు సుమారు 1500 మంది ఉన్నారని,ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ల ఉన్న జర్నలిస్టులు సుమారు 75 శాతం మందికి వివిధ కారణాలతో ఇళ్ల స్థలాలు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఏళ్ల తరబడి జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని, జర్నలిస్టులు జీవనం సాగిస్తున్నారన్నారు. వీరిలో కొందరికి 3 నుంచి ఆరు అంకణాల సొంత ఇళ్లలో పలువురు జర్నలిస్టులు జీవిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్క జర్నలిస్టుకీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు ఇళ్ల స్థలాలను పొందేల ప్రభుత్వం విడుదల చేసిన జీఓను సవరించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు హజరత్తయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, నక్కలగుంటకు చెందిన రాబర్ట్ వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వందలాది మంది యువకులు నాకు అండగా ఉండేందుకు తెలుదేశం పార్టీలో చేరిన వారందరిని పేరు పేరున పార్టీలోకి స్వాగతిస్తున్నానన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ మా కుటుంబ సభ్యులే. తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికి అన్నికాలాలుగా నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే 5 సంవత్సరాల్లో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, టీడీపీ నాయకులు పోతురాజు రవి, పంబాటి డేవిడ్ రాజు, శీను, సాయి, యుగంధర్, శంకర్, వినయ్, గిరీష్, నారాయణ పాల్గొన్నారు.

జోరువానలో ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: ఐదో రోజు బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి వనంతోపు సెంటర్ నుంచి ప్రారం భమైన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే - ఒంటరిగా కార్యక్రమం జోరుగా వర్షం కురుస్తోన్నా తన కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు బాబు వస్తేనే మా జీవితాలు బాగుపడతాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కావాలి అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

టిడిపితోనే మైనార్టీలకు భవిష్యత్తు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మైనార్టీల కోసం తెలుగుదేశం ప్రభుత్వం 17 సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాన్ని మోసం చేసిందని మాజీ శాసనమండలి చైర్మన్ మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి అర్పించి దువాతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్ సభా అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టిడిపి హెచ్ ఆర్ డి కమిటీ మెంబర్ ఎస్సీ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరీముల్లా, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి హాజరయ్యారు. అనంతరం అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూమైనారిటీల కోసం తెలుగుదేశం పార్టీ 17 సంక్షేమ పథకాలను తీసుకుని వస్తే వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు.మైనార్టీల సంక్షేమం గురించి ప్రశ్నిస్తే ఒటి నవరత్నాల పేరు చెప్పి తప్పించుకుని

మాట్లాడుతున్న మాజీ శాసనమండలి చైర్మన్ మొహమ్మద్

ముస్లిం సామాజికవర్గాన్ని మోసం చేస్తున్నారన్నారు.మైనార్టీ సామాజిక వర్గానికి రావాల్సిన నిధులు నవరత్నాలకు దారి మళ్లిస్తుంటే ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా ఏం వెలగబెడుతున్నారన్నారు.ముస్లిం సామాజిక వర్గ ఓట్లు చీలిపోకుండా అందరం కలిసి ఐకమత్యంతో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ముస్లిం సామాజిక వర్గం ఓట్లతో వైసిపి 151 స్థానాలు గెలుచుకుందని, ఈసారి ఆ పరిస్థితులు లేకుండా చూడాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు తర్వాత నారా లోకేష్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా రన్నారు.భవిష్యత్తులో అబ్దుల్ అజీజ్కు దేశ స్థాయిలో పేరు వచ్చే విధంగా పదవి ఇచ్చి రాష్ట్రం లో ఉన్న 60 లక్షల మంది ముస్లిం ప్రజానీకానికి సహకారం అందించే బాధ్యత పెట్టనున్నారన్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని చంద్రబాబు తప్ప మరెవరు కాపాడలేరన్నారు. ముస్లిం సమాజంలో చేతివృత్తుల పనులవారు చిరు వ్యాపారస్తులు అధికంగా ఉన్నారని, వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీతో వ్యాపా రాలకు సహక రిస్తున్నట్టు మైనారిటీలకు కూడా 50శాతం సబ్సిడీతో పరిశ్రమల ఏర్పాటుకు కోటి రూపాయలు రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు.సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దామన్నారు.రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం జగన్మోహన్ రెడ్డి గద్ది దిగడం ఖాయమన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత తెలుగుజాతిపై ముస్లిం సమాజంపై ఉందన్నారు. ముస్లిం సమాజం కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి చంద్రబాబే అన్నారు.జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందనీ రాష్ట్ర ఖజానాన్ని దోచుకొని దాచు కొని ,రాజకీయాలే అజెండాగా పనిచేస్తున్నారని. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, హయాద్ బాషా, నన్నే సాహెబ్, రఫీ, ఖాదర్ భాషా, సాబీర్ ఖాన్, పాల్గొన్నారు.

సర్పంచ్‌పై దాడి

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని వెలిగండ్ల సర్పంచ్ చిన్నక్కపై ఆ గ్రామానికి చెందిన ఉప్పాల పెదమాలయాద్రి అనేవ్యక్తి బుధవారం దాడి చేశాడని సర్పంచ్ తెలిపారు. వివరాలమేరకు.. గ్రామంలో చేసిన సిసి రోడ్ల బిల్లులు పెండింగ్లో ఉండడంతో వాటిని చేయమని అడిగేందుకు వెళితే అక్కడున్న ఆయన తనను దుర్భాషలాడి నువ్వు ఈ ఊరు సర్పంచ్ కావడం దరిద్రం అని అన్నాడు. ఎందుకు ఇలా మాట్లాడుతున్నావ్ అని అడిగినందుకు తనపై దాడి చేసి బండరాయి తనపై మోదీ దాడి చేశాడని కన్నీటి పర్యంతమైం. దీనికి కారణం పంచాయతీ కార్యదర్శి గతంలో ఈయన టిడిపి వాళ్లతో కలిసి పంచాయతీ కార్యాలయంలో మద్యం సేవించి మాంసం తింటూ కార్యక్రమాలు చేస్తున్నాడని ప్రశ్నించిన నా కుమారుడు రమేష్ పైన కోపంతో టిడిపి వాళ్లతో చేతులు కలిపి ఈరోజు టీడీపీ సంబంధించిన వ్యక్తితో మా పై దాడి చేయించాడని అని తెలిపింది. ఈ విషయంపై గ్రామంలో విచారించగా పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి గ్రామ ఒలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తారని ఎవరైనా పెన్షన్, జగన్ అన్న ఇల్లు అడిగిన మహిళలతో అసభ్యంగా మాట్లాడతారని చెప్పారు. అంతేకాకుండా ఎఎన్ఎం కి ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడాడని చెప్పారు. అప్పుడు సర్పంచ్ చికి చెప్పడంతో అతను మందలించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా ఎఎన్ఎం బతిలాడామని తెలిపారు, అంగన్వాడీ కార్యకర్తలు వాలంటీర్లను ఎంతోమందిని వేధిస్తుం టాడని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. విషయంపై గతంలో డిపిఒకు ఫిర్యాదు చేశామని వారు విచారించి నివేదిక పంపమని ఒక అధికారిని పంపారు.వారిని మేనేజ్ చేసేవాడని తెలిపారు. అంతేకాకుండా మెలిగండ్లలో ఇసుక రీచ్ లేకపోయినప్పటికీ ఎవరైనా అవసరాల నిమిత్తం ఇసుకతోలుకుంటే పక్క మండలాలలోని పోలీసు అధికా రులను పిలిపించి ఒక్కో ట్రాక్టరుకు 50 నుంచి 60 వేల రూపాయలు వసూలు చేస్తూ ఉంటాడని గ్రామస్తుల ఆరోపి స్తున్నారు.

ఆట్లాడుతున్న కెసి పెంచలయ్య

న్యాయం చేయాలని
ఆందోళన చేస్తే..అక్రమ కేసులా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లా మనుబోలు మండలం, వీరంపల్లి సబ్ స్టేషన్ లో తొలగించిన భానుచందర్‌కు న్యాయం చేయాలని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తే జిల్లా పోలీస్ అధికారులు గిరిజన సంఘాల నేతలపై నాన్ బెయిలబుల్ తో అక్రమ కేసులు నమోదు చేశారని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు.నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల పక్షాన పోరాడుతుంటే అక్రమ కేసులను బనాయించడం ఏమిటని ప్రశ్నించారు.మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రోత్సాహంతోనే తమపై కేసులు నమోదు చేశారని త్వరలోనే మంత్రి కాకాణికి ఇంటికి పంపుతామని హెచ్చరించారు. వైసిపి నేత సురేందర్ రెడ్డి ఏం చెబితే మంత్రి కాకాణి చేస్తున్నాడని విమర్శించారు. తమపై నమోదు చేసిన అక్రమ కేసులపై రెండు రోజుల్లో ఢిల్లీకి వెళ్లిఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తున్నామన్నారు. గిరిజనుడ్ని తొలగించిన స్థానంలో గిరిజనేతరుడు ఉద్యోగంలోకి ఎలా తీసుకుంటారని, అనిల్ అన్న గోనుపల్లి అంకయ్య అక్కడే షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడని, వీరంపల్లి సబ్ స్టేషన్ సురేంద్రరెడ్డి అడ్డానా అని ప్రశ్నించారు. నిన్న మాట్లాడిన గిరిజన సోదరుడు ఈ విషయం తెలుసుకోవాలన్నారు.రెండు రోజుల్లో అన్ని పార్టీలు, దళిత, గిరిజన, బిసి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.అనంతరం జనసేన నేత గునుగుల కిషోర్, బొబ్బేపల్లి సురేష్ లు అక్రమ కేసులను ఖండించారు. భానుచందర్ కు న్యాయం చేసే వరకూ పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి, యల్లంపల్లి రమేష్, కొమరగిరి దయాకర్, ప్రభావతి, గణేష్. లోక్ సాయి, మాకాని రవీంద్ర, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట రామాలయం వద్ద పూజ్య బ్రహ్మశ్రీ వేమూరు శ్రీరామ శాస్త్రి విగ్రహాన్ని నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనిల్ కుమార్ ఆవిష్కరించారు. దాదాపు 100 ఏళ్ల క్రితం ఉస్మాన్ సాహెబ్ పేటలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి తన యావదాస్తిని అర్పించి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఇటుకపై శ్రీరామ రాసి రామాలయం నిర్మించిన పూజ్య బ్రహ్మశ్రీ వేమూరు శ్రీరామ శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కిన్నెర ప్రేమ్ కుమార్, మొగళ్లపల్లి కామాక్షిదేవి, కర్రం ప్రతాప్ రెడ్డి, మద్దినేని మస్తానమ్మ, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు గణేశం వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు రాజా

ఇప్పుడే జ్ఞానోదయం అయిందా..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ఓటిపి లతో వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అవుతుంది అని వాలంటీర్ల విషయంలో మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పలుమార్లు ఉచ్ఛరిస్తే దానికి గందరగోళం చేశారు మీ వైసిపి నాయకులు.ఇప్పటికి జ్ఞానోదయం అయింది మీకు... ఇప్పటికే ఓటీపీల ద్వారా వ్యక్తిగత సమాచారం తో కొంతమంది వాలంటీర్లు చేసిన చేతివటానికి బాధ్యులెవరు..? వారికి ఏ శిక్షలు విధిస్తారు..? తెలిపి తర్వాత ఎలక్షన్ల తర్వాత టిడిపి వాళ్లు చేసే ఓటీపీల దుర్వినియోగం గురించి

నినాదాలు చేస్తున్న జనసేన నాయకులు

ఆలోచించండి..జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, డిసిప్లినరీ కమిటీ హెడ్, సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ సూచనలతో...బుధవారం సత్యనారాయణపురం, నెల్లూరు సిటీ, ఐదవ డివిజన్లో జనసేన నాయకులు పార్టీ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నెల్లూరు సిటీలో జనసేన పార్టీ మద్దతు దారులు గాని పవన్ కళ్యాణ్ అభిమానులను అధికసంఖ్యలో ఉన్నారు.క్రియాశీలక సభ్యత్వంలో కూడా దాదాపుగా 1500 దాటింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన మార్పు చూపే విధంగా చిరంజీవి యువత సీనియర్ నాయకులు జనసేన పార్టీ క్రియాశీల సభ్యులు అందరూ కలిసి జనసేన పార్టీ ఆశయాలను పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రతిగడపకు చేర వేసే విధంగాసిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో పనిచేస్తాం.నెల్లూరు సిటీ లోని పలు ముఖ్య కూడళ్లలో జనసేన పార్టీ జెండాలను స్థాపించి ప్రజా ప్రభుత్వం స్థాపిస్తే జనసేన పార్టీ తరఫున ప్రజలకు మేలు జరుగుతుందనే విషయాన్ని అందరికి తెలియజేసే విధంగా త్వరలో కరపత్రాలతో ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చేస్తాం.ఓటీపీలు ఇవ్వడం వ్యక్తిగత సమాచారం దోపిడీకి గురవుతుందని పలుమార్లు పవన్ కళ్యాణ్ హెచ్చరించిన పట్టించుకోకపోగా ప్రతిపక్షాలు ఓటీపీలు గుర్తి రాద్ధాంతం చేస్తున్న సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ వైసిపి నాయకులకి వర్తించేట్లులేదు.వైసిపి నాయకులకు ఒక చట్టం ప్రతిపక్షాలకు,ప్రజలకు ఒక చట్టం లా ఉంది.ప్రస్తుతం వాలంటీర్లు 42 పేజీల జగన్ పుస్తక ప్రచారంలో బిజీగా ఉన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఖజానాతో వైసిపి ప్రచారం సాగుతుంది.ఈ నాలుగు సంవత్సరాల వైసిపి దౌర్జన్యాలను, దోపిడీలను,బాధలను అర్థం చేసుకొని బంగారు భవితకై పని చేస్తున్న పవన్ కళ్యాణ్ ఈసారి అవకాశం ఇచ్చి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలందరూ సహకరించాల్సిందిగా పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో మా నాయకులు నాగబాబు,నాదెండ్ల మనోహర్ , సిటీ నిర్దేశికులు అజయ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తామన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్తో పాటు జనసేన సీనియర్ నాయకులు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్, కష్టారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఈగి సురేష్, తదితరులు పాల్గొన్నారు